ఎలక్ట్రికల్ దుకాణంపై పోలీసుల దాడులు

ఏలూరు టౌన్: నకిలీ వైర్లు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు నగరంలోని ఓ ఎలక్ట్రికల్ దుకాణంపై దాడులు నిర్వహించి షాపు యజమానిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పవర్‌పేటలోని మహావీర్ ఎలక్ట్రికల్స్ పేరుతో విద్యుత్ సామగ్రి దుకాణాన్ని కుమార్ జైన్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఈ షాపులో హావెల్స్ కంపెనీకి చెందిన వైర్లు నకిలీవి విక్రయిస్తున్నాడనే సమాచారంతో గురువారం ఏలూరు డీఎస్పీ డీ.శ్రావణ్‌కుమార్, సిబ్బందితో దుకాణంపై దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. భారీగా హావెల్స్ కంపెనీ నకిలీ వైర్ల కట్టలను గుర్తించి షాపు యజమాని కుమార్‌జైన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఏలూరు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని పురోహితుడు మృతి

పురోహితుడు శ్రీనివాసరావు (ఫైల్)

కైకలూరు, ఆకివీడు: రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని ఢీకొని పురోహితుడు మృతి చెందిన ఘటన ఆలపాడు కో-ఆపరేటీవ్ సమీపంలో గురువారం జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన గొర్తి శ్రీనివాసరావు(53) పౌరోహిత్యం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అతనికి భార్య, ఇరువురు కుమార్తెలు సంతానం. కైకలూరు మండలం గోపవరంలో ఓ గృహప్రవేశ కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి ఆకివీడు వెళుతుండగా ప్రమాదం జరిగింది. భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ శ్రీనివాసరావు మరణించాడు. భార్య దుర్గా విజయలక్ష్మి ఫిర్యాదుపై రూరల్ ఎస్సై వి.రాంబాబు కేసు నమోదు చేశారు. ఆయన మృతి పట్ల బ్రాహ్మణ సంఘం, స్థానికులు సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీవారి కొండపై రోడ్డు ప్రమాదం

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ద్వారకాతిరుమల: శ్రీవారి కొండపైన జంటగోపురాల ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం. కాళ్ల మండలం వేంపాడు గ్రామానికి చెందిన అమిరపు సురేష్(46) కొందరు గ్రామస్తులతో కలసి మినీ ట్రావెల్ బస్సులో బుధవారం రాత్రి 8 గంటలకు వివాహ వేడుక నిమిత్తం క్షేత్రానికి విచ్చేశాడు. వివాహానంతరం గురువారం తెల్లవారుజాము 2.45 గంటలకు ఉండి మండలం చిలుకూరి గ్రామానికి చెందిన డ్రైవర్ గోడి ఏలియ బస్సును ఘటనా స్థలంలోని డౌన్‌లో పెట్టి, ఇంజన్ స్టార్ట్ చేసి, బస్సు దిగాడు. ఆ తరువాత బస్సు ముందు ఉన్న సురేష్‌తో మాట్లాడుతున్నాడు. ఇంతలో అకస్మాత్తుగా బస్సు ముందుకు దూసుకొచ్చి, ముందు చక్రం సురేష్ మీద నుంచి వెళ్లింది. అనంతరం సెక్యూరిటీ ఉండే మూవింగ్ క్యూలైన్‌ను ఢీకొట్టి బస్సు నిలిచిపోయింది. అయితే బస్సు కింద పడి తీవ్ర గాయాలు పాలైన సురేష్‌ను హుటాహుటీన స్థానికులు 108 అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సురేష్ మృతి చెందాడు. ఘటన జరిగిన సమయంలో బస్సులో 15 మంది మహిళలు ఉన్నారు. బస్సు మూవింగ్ క్యూలైన్‌ను ఢీకొట్టి నిలవకపోయి ఉంటే, కొండ కిందకు దూసుకెళ్లి పెనుప్రమాదం జరిగేది. ఈ ఘటనపై మృతుడి తండ్రి సత్యన్నారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు.

కొండపైన మూవింగ్ క్యూలైన్‌ను ఢీకొట్టి నిలిచిన ట్రావెల్ బస్సు

తీవ్ర గాయాలతో ఘటనా స్థలంలో రోడ్డుపై పడి ఉన్న సురేష్

విర్డ్ ఆస్పత్రికి ఆపరేషన్ పరికరాల అందజేత

విర్డ్ ఆస్పత్రికి ఆపరేషన్ పరికరాలను అందజేస్తున్న ఎస్‌బీఐ ప్రతినిధులు

ద్వారకాతిరుమల: స్థానిక విర్డ్ ఆస్పత్రికి ద్వారకా తిరుమలలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) వారు సీఎస్ఆర్ యాక్టివిటీస్‌లో భాగంగా రూ. 7,00,053 విలువైన ఆపరేషన్ పరికరాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం కోసం సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఏలూరు జిల్లా రీజనల్ మేనేజర్ పక్కల కాళిదాసు, ద్వారకాతిరుమల బ్రాంచ్ మేనేజర్ మీనా కుమార్, విర్డ్ ఆస్పత్రి చైర్మన్ ఎస్వీ సుధాకరరావు, శ్రీవారి దేవస్థానం ఈఓ యర్రంశెట్టి భద్రజీ, ట్రస్ట్ సభ్యులు, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో చోరీ

కామవరపుకోట : స్థానిక పోస్టాఫీస్ కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు పోస్టాఫీస్ తాళాలు పగలగొట్టి కార్యాలయంలో ఉన్న రికార్డులను చిందర వందర చేశారు. అంతేగాకుండా బీరువాలో ఉన్న ఖాళీ పాస్‌పుస్తకాలను ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై గురువారం ఉదయం పోస్ట్ మాస్టర్ ఎం.మనోజ్ తడికలపూడి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై చెన్నారావు ఘటనా స్థలాన్ని పరిశలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చోరీ కేసుల్లో ఆరుగురి అరెస్ట్

- నిందితుల్లో ముగ్గురు మైనర్లు
- చోరీ సొత్తు స్వాధీనం

జంగారెడ్డిగూడెం : మూడు వేర్వేరు చోరీ కేసులకు సంబంధించి నిందితులు ఆరుగురుని పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం జంగారెడ్డిగూడెం సర్కిల్ కార్యాలయంలో ఏఎస్పీ సుస్మిత రామనాథన్ వివరాలు వెల్లడించారు. ఈనెల 21న ముగ్గురు వ్యక్తులు ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నక్కల వెంకటేశ్వర్లును బుట్టాయగూడెం రోడ్డులోని నిర్మానుష్య ప్రాంతానికి రప్పించి అతని వద్ద ఉన్న బంగారు ఉంగరాలు, బ్రాస్లెట్‌లు లాక్కొని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్‌వీ ప్రసాద్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులు ఉండి మండలం చెరుకువాడకు చెందిన ఈడ వెంకటపవన్‌సాయి, మరో ఇద్దరు మైనర్‌లను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి చోరీ సొత్తుతోపాటు నేరానికి వినియోగించిన మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. చోరీ సొత్తు విలువ రూ. 3.50 లక్షలు ఉంటుందని ఏఎస్పీ తెలిపారు. నిందితుల్లో ఈడ వెంకట్‌పవన్‌సాయిని న్యాయస్థానంలో, ఇద్దరు మైనర్‌లను జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పరచనున్నట్లు ఏఎస్పీ చెప్పారు.

జంగారెడ్డిగూడెం సర్కిల్ కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ సుస్మిత

మరో రెండు కేసుల్లో...

ఈనెల 23న అర్ధరాత్రి సీతానగరం ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగుగొట్టి అందులోని ఎల్‌ఈడీ టీవీ చోరీ చేశారు. అలాగే ఈ నెల 24వ తేదీ అర్ధరాత్రి పట్టణంలోని శాలిపేట సెంటర్‌లో ఒక దుకాణం షట్టర్ తాళాలు పగులగొట్టి, షాపులోని రూ.18వేలు నగదు చోరీ చేసి, దుకాణంలో ఉన్న సీసీ కెమేరాను ధ్వంసం చేశారు. ఈ రెండు కేసుల్లో నిందితులుగా జంగారెడ్డిగూడెం డాంగేనగర్‌కు చెందిన తాడేపల్లి చిట్టిబాబు, బుట్టాయగూడెం రోడ్ విరోధులు వారి వీధికి చెందిన షేక్ శంకర్, మైనర్ బాలుడిని గుర్తించి స్థానిక మార్కెట్‌యార్డు సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి చోరీ సొత్తు రూ. 16,500, ఎల్‌ఈడీ టీవీని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరెస్టు చేసిన వారిలో ఇద్దరిని కోర్టులో హాజరుపరచగా, మైనర్‌ను జువైనెల్ జస్టీస్ బోర్డు ముందు హాజరు పరుస్తామని ఏఎస్పీ తెలిపారు. కాగా, ఈ కేసును త్వరగా చేధించిన ఏఎస్సై ఎన్‌వీ సంపత్‌కుమార్, పీసీలు ఎన్.రమేస్, షేక్ షాన్‌బాబులను ఏఎస్పీ అభినందించారు. రివార్డు కోసం ఎస్పీకి నివేదిస్తామని తెలిపారు.సమావేశంలో సీఐ ఎంవీ సుభాష్, ఎస్సై ఎన్‌వీప్రసాద్ పాల్గొన్నారు.

భాషను గుర్తించేదే ఎల్ఎల్ఎం

ట్రిపుల్ ఐటీలో ముగిసిన వర్క్‌షాప్

వర్క్‌షాప్ ముగింపు సందర్భంగా రహిమునిద్దీన్‌ను సత్కరిస్తున్న డైరెక్టర్ ఆచార్య అమరేంద్రకుమార్

నూజివీడు: లార్జ్ లాంగ్వేజ్ మోడల్(ఎల్ఎల్ఎం) అనేది ఒక అధునాతన కృత్రిమ మేధస్సు ప్రోగ్రామ్ అని, దీనివల్ల అనేక ఉపయోగాలున్నాయని గ్నోరెక్స్ లాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రహిమునిద్దీన్ పేర్కొన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో లార్జ్ లాంగ్వేజ్ మోడల్ అనే అంశంపై నిర్వహిస్తున్న వర్క్‌షాప్ రెండో రోజైన గురువారం కొనసాగింది. దీనిలో పాల్గొన్న రహిమునిద్దీన్ మాట్లాడుతూ ఇది భాషలోని నమూనాలను గుర్తించి, సహజమైన వాక్యాలను రూపొందించే విధానాన్ని, ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, వ్యాసాలు రాయడం, అనువాదం చేయడం, సారాంశం తయారు చేయడం వంటి పనులను ఎల్ఎల్ఎం చేస్తుందన్నారు. ఇవి విస్తృతశ్రేణి సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని, వ్యాసాలు, ఇమెయిల్‌లు, కోడ్, సృజనాత్మక కథలు, పద్యాలు తదితరమైనవి రాస్తాయన్నారు. అంతేగాకుండా శిక్షణ పొందిన డేటా ఆధారంగా సమాచారాన్ని అందించడం, వచనాన్ని ఒక భాష నుంచి మరొక భాషలోకి మార్చడం, పొడవైన పత్రాలు లేదా కథనాలను చిన్న సారాంశాలుగా కుదించడం చేస్తాయన్నారు. ఈ పద్ధతిలోని డీప్ లెర్నింగ్, న్యూరల్ నెట్‌వర్క్ సాంకేతికతలు విద్య, వైద్యం, వ్యాపారం, ప్రభుత్వ సేవలు వంటి అనేక రంగాల్లో ఉపయోగపడుతున్నాయన్నారు. అనంతరం ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎర్రా చిరంజీవి వర్చువల్‌గా స్పీచ్ టూ స్పీచ్ మెషీన్ ట్రాన్స్‌లేషన్ అనే అంశంపై మాట్లాడుతూ సాంకేతికత ద్వారా ఒక భాషలో మాట్లాడిన మాటలను మరో భాషలోకి మాటల రూపంలోనే మార్చవచ్చన్నారు. ఈ ప్రక్రియలో ఇది ముందుగా మాటను టెక్స్ట్‌గా మార్చి తరువాత అనువదించి మళ్లీ శబ్దంగా మారుస్తుందన్నారు. దీనివల్ల ప్రయాణాలు, సమావేశాలు, అంతర్జాతీయ సంభాషణల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముగింపు సందర్భంగా అతిథులను ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఓ బీ లక్ష్మణరావు, సెంట్రల్ ఫైనాన్స్ ఆఫీసర్ నాగార్జునదేవి, కన్వీనర్ ఉడుము ఝాన్సీ, ఫ్యాకల్టీ రఘు, శ్రీహరి, లక్ష్మణరావు, విజయభాను, సీతాపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో మొక్కజొన్నకు నష్టం

కామవరపుకోట: విత్తన ఉత్పత్తి మొక్కజొన్నకు వాటిల్లిన నష్టంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ బాషా తెలిపారు. బుధవారం మండలంలో అకాల వర్షం, ఈదురుగాలుల వలన పడిపోయిన మొక్కజొన్న చేలను గురువారం ఆయన వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తడికలపూడి, సాగిపాడు, కళ్ళచెరువు, కే.ఎస్ రామవరం, గుంటుపల్లి గ్రామాల్లో రబీ సీజన్లో విత్తన ఉత్పత్తి కొరకు మొక్కజొన్న సాగుచేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం మొక్కజొన్న పాలు పోసుకునే దశ నుంచి గింజ గట్టిపడే దశలో ఉండగా అకాల వర్షం కారణంగా నష్టం ఏర్పడిందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో అంచనా వేయగా 140 ఎకరాల్లో ప్రాథమిక నష్టం జరిగిందని తెలిపారు. ముందుగా విత్తన అభివృద్ధి కొరకు ఇచ్చిన కంపెనీ వారికి రైతులు తప్పనిసరిగా తెలియపరచాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా కూడా తప్పనిసరిగా ప్రాథమిక నష్టం అంచనా వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9666909050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : మెస్సర్స్ హీరమ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ ముత్యాల లక్ష్మీ నారాయణ, డి.నెం.74-8-20, ఫ్లాట్ నెం.102, సిరి అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. శ్రీ ముత్యాల లక్ష్మీ నారాయణ, తండ్రి : ఎమ్. వరప్రసాద్, డి.నెం.31-51-5/1, బ్యాంక్ కాలనీ, యర్రాప్రగడ వీధి, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీ ముత్యాల లక్ష్మీ నారాయణ, మెస్సర్స్ హీరం ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, డి.నెం.74-8-20, ఫ్లాట్ నెం.102, సిరి అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా : శ్రీ ముత్యాల లక్ష్మీ నారాయణ, మెస్సర్స్ హీరం ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, డి.నెం.3డి-9-3/1, గంగానమ్మ స్కూల్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా. శ్రీ మాదా ప్రకాష్ కుమార్ (డైరెక్టర్ & హామీదారు), తండ్రి : శ్రీ సోమేశ్వరరావు, డి.నెం.74-8-20, ఫ్లాట్ నెం.102, సిరి అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా : శ్రీ మాదా ప్రకాష్ కుమార్ (డైరెక్టర్ & హామీదారు), తండ్రి : శ్రీ సోమేశ్వరరావు, డి.నెం.3డి-9-3/1, పద్మావతి వీధి, గంగానమ్మ స్కూల్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా. శ్రీమతి మాదా శ్యామల దేవి (హామీదారు), భర్త : సోమేశ్వరరావు, డి.నెం.74-8-20, ఫ్లాట్ నెం.102, సిరి అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533103. వేరొక చిరునామా : శ్రీమతి మాదా శ్యామల దేవి (హామీదారు), భర్త: సోమేశ్వరరావు, డి.నెం.3డి-9-3/1, పద్మావతి వీధి, గంగానమ్మ స్కూల్ దగ్గర, పడమర వీధి, కైకలూరు రోడ్డు, ఏలూరు టౌన్ & మున్సిపాలిటీ, ఏలూరు జిల్లా.

డిమాండ్ నోటీసు తేది: 28-06-2017 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.28.06.2017 నాటికి రూ.2,21,72,266/- + తేది.29.06.2017 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.19-02-2026 నాటికి రూ.7,10,19,517.36/- + తేది.20.02.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

ఏలూరు ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు విల్ నెం. 126/బి3/1978, తేది.20.10.1978 ప్రకారం శ్రీమతి మాదా శ్యామల దేవి, భర్త : శ్రీ సోమేశ్వరరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: ఏలూరు, పడమర వీధి, దొంగల మండపం రోడ్డు, గవర్నమెంట్ స్కూల్, గంగానమ్మ వీధి దగ్గర, ఎస్.నెం.1024పి, 1025పి, 1025/2పి మరియు 1027పి లోని డి.నెం.3డి-9-3/1 వద్ద 472 చ॥గజాల (డాక్యుమెంట్ ప్రకారం) , 396.24 చ॥గజాలు (సర్వే రిపోర్ట్ & వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం) విస్తీర్ణం గల భూమి & భవనం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. అన్ రిజిష్టర్డు విల్ తేది. 06.03.2006 & రిజిష్టర్డు విల్ తేది.20.10.1978, డాక్యుమెంట్ నెం.126 of BK3 of 1978 ప్రకారం శ్రీమతి మాదా శ్యామల దేవి, భర్త : శ్రీ సోమేశ్వరరావు గారి పేరున కలదు.

ఐటమ్ నెం.1: విస్తీర్ణం 166 చ॥గజాలు, ఐటమ్ నెం.2: విస్తీర్ణం 90 చ॥గజాలు, మొత్తం రెండు ఐటమ్‌లు కలిపి విస్తీర్ణం 256 చ॥గజాలు అందు రెండు అంతస్తులతో కూడిన భవనం. హద్దులు : తూర్పు : పులవర్తి ప్రజల యొక్క స్థలం మరియు భవనం, దక్షిణం : రోడ్డు. పడమర : ఐటమ్ నెం.3, ఉత్తరం : రోడ్డు. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 256 చ॥గజాలు.,

ఐటమ్ నెం.3: విస్తీర్ణం 216 చ॥గజాలు అందు రెండు అంతస్తులతో కూడిన భవనం. హద్దులు : తూర్పు : పైన తెలిపిన ఐటమ్‌లు 1 మరియు 2, దక్షిణం : రోడ్డు. పడమర : రోడ్డు, ఉత్తరం : రోడ్డు.

డాక్యుమెంట్ ప్రకారం పైన తెలిపిన మూడు ఐటమ్స్ కలిపి 256 చ॥గజాలు + 216 చ॥గజాలు = 472 చ॥గజాలు.,

గమనిక : డాక్యుమెంట్ ప్రకారం విస్తీర్ణం 472 చ॥గజాలు, వాస్తవంగా గ్రౌండ్ & సర్వే రిపోర్ట్ & వాల్యుయేషన్ రిపోర్ట్‌ల ప్రకారం మొత్తం విస్తీర్ణం 396.24 చ॥గజాలు, వాల్యుయేషన్ & రిజర్వు ధర 396.24 చ॥గజాలకు మాత్రమే పరిగణించబడుతుంది.

రిజర్వు ధర : రూ.87,00,000/- ధరావత్తు : రూ.8,70,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఇ-వేలం తేదీ : 16-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:27-02-2026 నుండి 15-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:19-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత(లు) : శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త : మహేశ్వర శ్రీనివాస్, ఇ.నెం.76-3-9/2ఎ, ఆశ్రమం వీధి, భవానీపురం, విజయవాడ (అర్బన్), విద్యాధరపురం, కృష్ణాజిల్లా - 520012. డిమాండ్ నోటీసు తేది: 18-07-2019

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.15.07.2019 నాటికి రూ.24,67,114/- + తేది.16.07.2019 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.19-02-2026 నాటికి రూ.48,25,766/- + తేది.20.02.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త: శ్రీ కొనకళ్ళ మహేశ్వర శ్రీనివాస్ గారికి చెందిన ఆస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు ఎస్ఆర్ఓ, పెదవేగి మండలం, దుగ్గిరాల గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.427/4, 429/1 మరియు 429/7 లోని మొత్తం 340.35 చ॥గజాల విస్తీర్ణంలో గల ఖాళీ నివాస ప్లాట్ నెం.లు 1 మరియు 2ల యావత్తు ఆస్తి సేల్ డీడ్ నెం.2269/2016, తేది.16.07.2016 ప్రకారం శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త: శ్రీ కొనకళ్ళ మహేశ్వర శ్రీనివాస్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : రోడ్డు - 71'-3", దక్షిణం : అమ్మకందారు విడిచిపెట్టిన స్థలం - 43'-0", పడమర : అ